# దేవుడు పక్షపాతము చూపించడు.

## God Does Not Show Favoritism

**రోమా పత్రిక యొక్క పరిశీలనము 1:32-3:20.**

I. **ప్రతిపాదన**: దేవుడు యూదులని అన్యులని పక్షపాతము చూపించడు గనుక, విశ్వాసమువలన జీవించే నీతిమంతులైన ప్రజలందరూ ఏ జాతి వారైనా సరే ఏ స్థితిగలవారైనా సరే, వారంతా కలిసి జీవించగలరు (రోమా 1:17; 12:3-5).

తన ప్రతిపాదనను సమర్థించుకొనుటకు పౌలు క్రింది విషయాలను తెలియపరుస్తున్నాడు:

ఎ. "ప్రతి మనుష్యుడును అబద్ధికుడగును గాని దేవుడు సత్యవంతుడు కాక తీరడు." 3:4. ఈ విధముగా వ్రాయబడెను: దేవుడు చెప్పునది ఎల్లప్పుడును సరియైనది (9:19, 20). లోకానికి ఆయన తీర్చే తీర్పు ఎల్లప్పుడు నెగ్గుతుంది (prevail).

1. దేవుని ఉగ్రత కూడా దేవుని నీతియైయున్నది. (3:5-8; 1:32; 2:2-11).
2. మనము దేవుని నీతిని కలిగియుండలేదు గనుక మనతోటి వారికి తీర్పు తీర్చుటకై వట్టి మనుష్యులమైన మనకు (mere men) సామర్థ్యము లేదు. 2:1-4; 3:9-18.

బి. తమ పాపములను గుర్తెరుగువారుగా యూదులను చేయుటయే ధర్మశాస్త్రము యొక్క శక్తి మరియు ఉద్దేశమైయున్నది; అందుచేత అది ఇశ్రాయేలులో "ప్రతి నోరు" మూయబడునట్లు చేసింది. అయినప్పటికినీ, అది కాఠిన్యము లేనివారి కొరకును పశ్చాత్తాపము గలవారి కొరకును పని చేసింది (2:5; 3:19,20).

1. "మిమ్మునుబట్టియే గదా దేవుని నామము అన్యజనుల మధ్యను దూషింపబడుచున్నది?" (యూదులు ఇతరులకు బోధించి వారు చెప్పిన దానిని పాటించలేదు) (2:17-24).
2. సున్నతి అనేది విశ్వాసము చేత నీతిమంతునిగా తీర్చబడిన వ్యక్తి కొరకు నీతి చిహ్నముగా ఉన్నది (4:9:10). విశ్వాసము హృదయ సంబంధమైనది. (2:25-29; 10:8).

సి. దేవుని చేత సరియైన వారుగా ప్రకటించబడిన అన్యులు సహజమైన స్వభావముతో జీవించిరి. (2:12-16).

1. ఈ సందర్భములో వారు జీవించిన స్వభావము ఆదాము నుండి స్వతంత్రించుకొన్న స్వభావము, ఎందుకంటే అతడు దేవుని నిబంధనను అతిక్రమించెను మరియు వారు మంచి చెడులను గూర్చిన తెలివిని పొంది యుండిరి (5:12-14).
2. ధర్మశాస్త్రము దగ్గరకు వెళ్ళకుండగనే మానవాళికి దేవుని నీతిని గూర్చిన ప్రాథమిక అవగాహన ఉన్నది (1:32; 2:14). నాస్తికులనబడేవారు వారి కొరకు న్యాయమనేది జరుగనప్పుడు గట్టిగా మరియు స్పష్టముగా "ఫౌల్" అని కేక వేయడం వినగలరు. (ఫౌల్: ఆటలో నియమములను అడ్డుకొంటూ ఆటను ఆపుమని కేకవేయుట.) ప్రపంచములో యౌవనస్థులైనవారందరూ ఈ విధముగా చెప్పుట వినబడుతుంది, "ఇదేమి బాగోలేదు, నిన్న నా చాక్లెట్స్‌లో ఒకటి నీకిచ్చాను కనుక ఈ రోజు నాకు నువ్వు ఇవ్వాలి."
3. "యౌవన సంవత్సరముల కౌమారదశ" అనే సమయము ఒక వ్యక్తి యొక్క అన్ని విషయములలోను పరిపక్వత వచ్చే సమయము. అది శరీరములో, మనస్సులో మరియు అన్ని ఉద్రేకములలో (emotions) పని చేస్తుంది. కాని మానసికముగా లోపమున్నటువంటివారిలో పని చేయకపోవచ్చు. ఈ విషయము దగ్గర మనస్సాక్షి, న్యాయపరమైన కోర్టు రూము సందర్భమువలె పనిచేయడం ప్రారంభిస్తుంది. ఈ విషయము మినహాయించి, ప్రతి వ్యక్తి అతని లేక ఆమె యొక్క స్వంత న్యాయాధిపతిగా, న్యాయవాదిగా, ఫిర్యాదిగా మరియు కోర్టుద్వారా నియమింపబడిన పెద్దగా ఉంటారు. వారు మంచిది అని నమ్మినదానికి తగ్గట్లుగా వారు ప్రవర్తింపలేకపోయినపుడు వారు దానిని అపరాధముగా లేదా అవమానముగా భావిస్తారు. తమ్మును తాము అపరాధులుగా ప్రకటించుకొందురు. వారు అపరాధముతో కూడిన మనస్సాక్షిని కలిగి యున్నారు (2:14,15; 16:19).

డి. యూదులు మరియు అన్యులందరి కొరకు తీర్పుదినము (2:5-11).

1. అతని లేక ఆమె యొక్క క్రియలను బట్టి ప్రతి వ్యక్తికి తీర్పు తీర్చబడును. దేవుడు ప్రతి వ్యక్తికి అతడు లేక ఆమె చేసిన దానిని బట్టి ప్రతిఫలం ఇచ్చును.
2. మహిమను, ఘనతను, అక్షయతను ఓపికతో వెదకువారు (2:7): వారి బహుమానము ఆయన రాజ్యములో దేవునితో నిత్యజీవమైయున్నది. అతని లేక ఆమె నిత్యజీవము మహిమయు ఘనతయు సమాధానమునై యుంటుంది (2:10).
3. స్వప్రయోజనమును వెదకువారు మరియు సత్యమును తృణీకరించి చెడును అనుసరించువారు (2:8): అక్కడి తీర్పు దేవుని ఉగ్రత (తుమోస్ - వేడి) మరియు అగౌరము (ఓర్గె ఉగ్రమైన పగ) ఉంటుంది. ఫలితం సమస్యగా నుంటుంది (త్లిప్సిస్-ఒత్తిడి, దు:ఖము) మరియు వేదన (స్టెనొకరి - ఇరుకు, సంతోషము లేకపోవుట) - "వారి పురుగు చావదు, అగ్ని ఆరదు" (మార్కు 9:48).

II. ముగింపు :

ఎ. యూదులు మరియు అన్యుల సహవాసానికి సంబంధించిన వివాదముగా ఉండకూడదని, వారిరువురి చరిత్ర పట్లనున్న దేవుని దృష్టిని పౌలు, "విరామమునకు పెట్టుచున్నాడు."

1. "ధర్మశాస్త్రము లేక పాపము చేసిన వారందరు ధర్మశాస్త్రము లేకయే నశించెదరు. ధర్మశాస్త్రము కలిగిన వారై పాపము చేసిన వారందరు ధర్మశాస్త్రానుసారముగా తీర్పు నొందుదురు" (2:12).
2. "అంతరంగమందు యూదుడైనవాడే యూదుడు; మరియు సున్నతి హృదయ సంబంధమైనదై ఆత్మయందు జరుగును" (2:29).
3. కొంతమంది అన్యులు ధర్మశాస్త్రము అడుగువాటికి విధేయులై దేవుని చేత కొనియాడ బడ్డారు (2:15).

బి. ప్రస్తుతము ఉండిన మరియు ఉన్న పరిస్థితి:

1. యూదులు మరియు అన్యులు ఇరువురు పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోయిరి (3:22; 11:32).
2. దేవుని నీతి నిలుకడయైయున్నది, మరియు తన ప్రజల క్రియల కొరకు కొలతయైయున్నది (3:3).
3. దేవుడు ఇప్పుడు పక్షపాతము చూపించుట లేదు. ఆయన తీర్పు దినమున కూడా పక్షపాతమును చూపించడు (2:6-11).